క్లుప్తంగా

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

హాలియా : హాలియా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో 2025–26 విద్యా సంవత్సరంలో ఖాళీగా ఉన్న సబ్జెక్టులను బోధించేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఘనశ్యామ్ బుధవారం తెలిపారు. కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్–1, కామర్స్–2, పొలిటికల్ సైన్స్–1, బాటని–1, జువాలజీ–1 సబ్జెక్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులు ఉన్న వారు అర్హులని, నెట్, సెట్, పీహెచ్‌డీ, బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 26వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

గోల్డెన్ బ్రష్ అవార్డుకు ఎంపికైన మిర్యాలగూడ వాసి


విజయ్‌కుమార్

మిర్యాలగూడ టౌన్ : క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అమలాపురం వారు 'సిందూర్ సెల్యూట్ ఇండియన్ సోల్జర్' అనే అంశంపై ఆన్‌లైన్‌లో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా పెయింటింగ్ పోటీలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన చిత్రకారుడు ఇనుగుర్తి విజయ్‌కుమార్‌కు గోల్డెన్ బ్రష్ అవార్డు దక్కింది. ఈ ఆన్‌లైన్ పోటీలలో 15 రాష్ట్రాలకు చెందిన 250 మంది ప్రముఖ చిత్రకారులు పాల్గొన్నారు. త్వరలో విజయ్‌కుమార్ గోల్డెన్ బ్రష్ అవార్డు అందుకోనున్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న మహేష్

మిర్యాలగూడ టౌన్ : స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్ కోరారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

డిండి: అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. డిండి మండల పరిధిలోని కందుకూర్, చెర్కుపల్లి గ్రామాల శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా మూడు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఈమేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరణ


సౌండ్ సిస్టం అందజేస్తున్న నాగభూషణం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని నాయకునితండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పరిక లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్ట్‌కు చెందిన హైదరాబాద్‌లోని శంషాబాద్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నాగభూషణం రూ. 15వేల విలువైన సౌండ్ సిస్టంను బుధవారం బహూకరించారు. ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పరిక అంజిబాబు, గ్రామస్తులు మేరావత్ మునినాయక్, భాను, రంగా, ఉపాధ్యాయులు రమాచారి, బిచ్చాలు, నాగేందర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న డీఎం రమేష్‌బాబు

దేవరకొండ: ప్రయాణికులు ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు కోరారు. మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 200కోట్ల ఉచిత ప్రయాణాలను మహిళలు సద్వినియోగం చేసుకున్న సందర్భంగా బుధవారం దేవరకొండ డిపోలో నిర్వహించిన సంబరాల్లో ఆయన మాట్లాడారు. దేవరకొండ డిపో పరిధిలో 1.96కోట్ల ప్రయాణాలతో రూ.103.91కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ నర్సింహులు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఏడీఎం పడాల సైదులు, ఎంఎఫ్ కృష్ణయ్య తదితరులున్నారు.

సాగు పనుల్లో బిజీబిజీ

పెద్దవూర: వర్షాలు పడుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దవూర మండలంలో ఇప్పటికే రెండు విడతల్లో రైతులు పత్తి విత్తనాలు వేశారు. ప్రస్తుతం ఓ మోస్తరు వర్షాలు పడుతుండటంతో రైతులు పత్తి మొక్కల ఎదుగుదలకు కావాలిన్సిన యాజమాన్య పద్ధతులను అవలంబిస్తున్నారు. పత్తి చేలలో రైతులు గుంటుకలు తోలుతూ, కలుపు తీయిస్తు, కాంప్లెక్స్ ఎరువులను వేసే పనిలో ఉన్నారు. వరి నాట్లకు, మడులను సిద్ధం చేసుకోవడంతోపాటు, దమ్ము చేయడం, వరినాట్లు వేయడం వంటి పనులు చేస్తున్నారు.


వరి నారు తీస్తున్న మహిళా కూలీలు


చలకుర్తిలో వరినాట్లు వేస్తున్న కూలీలు


పత్తి చేనులో కాంప్లెక్స్ ఎరువులు వేస్తున్న రైతులు

ప్రజా సంక్షేమమే లక్ష్యం


మిర్యాలగూడలో ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సందర్భంగా బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో సంబురాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో 200 కోట్ల మంది వరకు ఉచితంగా ప్రయాణించగా రూ.6,680 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ముందుగా మిర్యాలగూడ నుంచి రుద్రారం మీదుగా కేశవపురం, మిర్యాలగూడ నుంచి అన్నారం మీదుగా దిలావర్‌పూర్, మిర్యాలగూడ నుంచి తోపుచర్ల మీదుగా పాములపాడు, మిర్యాలగూడ నుంచి తడకమళ్ల మీదుగా సూర్యాపేటకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. అదేవిధంగా వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మహాలక్ష్మి, అనురాధ, కీర్తన, గీత, భాగ్యశ్రీలకు బహుమతులను ప్రదానం చేశారు. ఆర్టీసీ బస్సులో ఎక్కువ సార్లు ప్రయాణించిన లక్ష్మి, స్వాతి, దుర్గ, స్వాతి, సౌజన్య, వెంకటమ్మలను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ భారతీబాయి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, రాష్ట్ర నేత ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కాకునూరి బసవయ్య, నాయకులు రవీందర్‌రెడ్డి, దండ ప్రభాకర్ రెడ్డి, జగ్గారెడ్డి, అంజిరెడ్డి, ఇజ్రాయిల్, మాజీ కౌన్సిలర్లు జానీ, శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

మిర్యాలగూడ: నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు వారంలో ఒక రోజు ప్రజావాణి నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, తహసీల్దార్ సురేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతుల ప్రభుత్వం

మిర్యాలగూడ: కాంగ్రెస్ రైతుల ప్రభుత్వమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి మిర్యాలగూడ మండలంలోని వజీరాబాద్, ముల్కలకాల్వల నుంచి ఆయన నీటిని విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రైతుల ఇబ్బందులను తొలగించేందుకు నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

నాగార్జునసాగర్: మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం ఎదుట రోడ్డు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి శంకుస్థాపన చేశారు. కళాశాల భవనం సరిపోవడం కళాశాల యాజమాన్యం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. పైలాన్‌కాలనీలో బీఈడీ కళాశాల భవనం ఖాళీగా ఉందని అనుమతిస్తే అందులోకి కళాశాలను మార్చవచ్చని కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో పెద్దవూర స్పెషల్ ఆఫీసర్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, ఈడబ్ల్యూడీసీఈ శైలజ, బీసీ రెసిడెన్షియల్ ఆర్సీఓ స్వప్న, ప్రిన్సిపాల్ రవికుమార్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, రాజాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎరువుల దుకాణాలు తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న ఎంఎస్ఓ రాజ్‌కుమార్

పెద్దవూర: ఫర్టిలైజర్ దుకాణాల్లో స్టాక్ వివరాలు, రేట్లను నోటీసు బోర్డుపై తప్పకుండా నమోదు చేయాలని మండల ప్రత్యేక అధికారి, హౌజింగ్ పీడీ ఎస్‌పీ రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం పెద్దవూర మండల వ్యవసాయ అధికారి సందీప్‌కుమార్, ఎంపీడీఓ మానె ఉమాదేవిలతో కలిసి మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, ఈ–పాస్ యంత్రాల పనితీరు, స్టాక్ నిల్వలను పరిశీలించారు. ఈ–పాస్ యంత్రంలో నమోదైన స్టాక్ వివరాలు, దుకాణంలో నిల్వ ఉన్న సరుకుకు సరిపోవాలని సూచించారు. రైతులకు యూరియా అధిక ధరలకు విక్రయించినా, బ్లాక్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు ఇవ్వాలని తెలిపారు.

25న గ్రీవెన్స్ డే

మిర్యాలగూడ అర్బన్: విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఈ నెల 25న ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో నిర్వహించనున్న గ్రీవెన్స్ డేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఈ శ్రీనివాస చారి కోరారు. బుధవారం మిర్యాలగూడలోని విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్, పెద్దవూర, హాలియా, నిడమనూరు, త్రిపురారం, తిరుమలగిరి, అడవిదేవులపల్లి, దామరచర్ల, వేములపల్లి, మాడుగులపల్లి, మిర్యాలగూడ టౌన్, రూరల్ మండలాలకు చెందిన విద్యుత్ సమస్యలపై హైదరాబాద్ నుంచి కన్జ్యూమర్ అధికారులతో పాటు చైర్‌పర్సన్‌లు ఈ గ్రీవెన్స్ డే అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయన వెంట మిర్యాలగూడ టౌన్ ఏఈ రవీందర్ రెడ్డి, కమర్షియల్ సబ్‌ఇంజనీర్ నవీన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న డీఈ శ్రీనివాసచారి

సంక్షిప్త సమాచారం

బోనాల ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

కొండమల్లేపల్లి : దర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ఈనెల 27న కుమ్మరి శాలివాహన సంఘం బోనాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని ఏడుకొండల వెంకటేశం కోరారు. బుధవారం కుమ్మరి శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి కిరణ్ ఆధ్వర్యంలో స్థానిక కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం బోనాల జాతరకు సంబంధించి కరపత్రాన్ని విడుదల చేశారు.

డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని 47వ వార్డు ఇస్లాంపురలో డ్రెయినేజి వ్యవస్థ సరిగా లేదని పూడికతీత పనులు చేపట్టాలని కోరుతూ బుధవారం ప్రజావాణి కార్యక్రమంతో పాటు మున్సిపల్ కార్యాలయంలో ఆ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మహ్మద్ అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా డాక్టర్స్ కాలనీతో పాటు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిలిచిన వర్షపునీరు ఇస్లాంపురం మీదుగా వెళ్తుండటంతో కాలనీ ముంపునకు గురవుతుందని పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

త్రిపురారం : వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని త్రిపురారం మండల ప్రత్యేక అధికారి లీలా అన్నారు. బుధవారం త్రిపురారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంజయ్, త్రిపురారం ఎంపీడీఓ విజయ కుమారి, ఎంఈఓ రమావత్ రవి, ఇంచార్జి ఎంపీఓ రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మిర్యాలగూడ: రాష్ట్రంలోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) మండల నాయకుడు భూక్యా శ్రీనివాస్‌రావు కోరారు. బుధవారం దామరచర్లలో తహసీల్దార్ జవహర్‌లాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట రవికిరణ్, చెలకపల్లి శ్యామ్‌కుమార్, వెంకటేశ్వర్లు, రామునాయక్, రామాచారి తదితరులున్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

మిర్యాలగూడ టౌన్ : పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని గ్రామ కార్యదర్శి మాధవరెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం మిర్యాలగూడ మండలం తుంగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మంగళ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్, మండల నాయకులు సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కోట నాయక్, షాహిద్, మమత, శ్రీవాణి తదితరులున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

చింతపల్లి: ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కసిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం చింతపల్లి తహసీల్దార్ రమాకాంత్ శర్మకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారానికి వచ్చేనెల 1న జిల్లా కేంద్రంలో ధర్నాలు, 23న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిలువేరు నారాయణ, ముసుకు ఆనంద్ బాబు, దొడ్డి సుందరయ్య, బుడిగపాక వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

మిర్యాలగూడ అర్బన్: ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్‌లో నిత్యావసర సరుకుల ధరలను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. ఆయన వెంట సీపీఐ నాయకులు అంజనపల్లి రామలింగం, ఎండీ సయ్యద్, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్, దాసర్ల దుర్గమ్మ, శాంతి, లక్ష్మీనరసింహారెడ్డి, పుట్టల నగేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

నిడమనూరు : ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి అశోక్ సూచించారు. బుధవారం లబ్ధిదారురాలు పర్వతం లలితప్రదీప్‌కు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందజేశారు. కార్యక్రమంలో శిరిషాల యాదగిరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి


హాలియా ఐటీఐ కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు


దేవరకొండ: విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ దామరచర్లలో విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్ననాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు కావొస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో కిరణ్, విష్ణు, పవన్, నాగ, శివ, బంటు, జగన్, ఆంజనేయులు, భాను తదితరులు పాల్గొన్నారు.

హాలియా : విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో హాలియాలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కుర్ర రమేష్, శ్రీధర్, విజయ్, గణేష్, మౌనిక, సునీల్, కాశీ, రవి, ప్రవీణ్, శశికిరణ్, భరత్, సుజాత, అనూష, కృష్ణ ఎస్ఎఫ్ఐ నాయకులు వర్షిత్, కార్తీక్, నాగరాజు, శివ, అరవింద్, సాయి, సిద్ధు పాల్గొన్నారు.

దేవరకొండ: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ దేవరకొండలో విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బడిగ వెంకటేష్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో శివకుమార్, సిద్ధార్థ్, అరవింద్, వినోద్, మహేష్, శ్రీకాంత్, మనోజ్, గణేష్ తదితరులున్నారు.

గుర్రంపోడు : వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గుర్రంపోడు మండలంలో బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంతోపాటు, పలు గ్రామాల్లో పాఠశాలలను మూసివేయించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సందీప్, వినయ్, మహేష్, తరుణ్, పవన్ పాల్గొన్నారు.

చింతపల్లి: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శంషాద్, ఎండీ జావేద్, ప్రవీణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర విద్యార్థి సంఘాల పిలుపు మేరకు బుధవారం అడవిదేవులపల్లి మండలంలో విద్యాసంస్థల బంద్ చేపట్టారు. బంగారుకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని చింతచెట్టుతండా పాఠశాల ఉపాధ్యాయుడు నాగునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో శివ, ఉపేందర్, తరుణ్ తదితరులున్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ బుధవారం విజయవంతమైంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను బంద్ చేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్, నాయకులు బ్రహ్మం, సాయి, ధనుష్, శివ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: విద్యాసంస్థల బంద్ సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో కిరణ్, విష్ణు, జగన్ నాయక్, న్యూమాన్, ప్రసన్న, మనీ, అనిల్, రఘు, బన్నీ, సమీర్, కళ్యాణ్, సంపత్, సాయి పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులతో కలిసి టీజీఎస్ జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వారిలో వల్లంపట్ల వెంకన్న, జాన్ సుందర్, అశోక్‌కుమార్, రాంబాబు, శివనాయక్ తదితరులున్నారు.

డిండి: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామ పక్షాల విద్యార్థి సంఘాల నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం డిండి మండల కేంద్రంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనమల నవీన్, ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు సురగి వినయ్ మాట్లాడుతూ.. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో నరేష్, గోవర్ధన్, చరణ్, రాజు, అరుణ్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని నాగార్జునసాగర్‌లో బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్ బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తెస్తానని చెప్పి నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో కుర్ర రమేష్, శ్రీధర్, మధు, గణేష్, భిక్షం, లావణ్య, శైలజ, స్వప్న, శ్రీదేవి పాల్గొన్నారు.

పెద్దవూర: ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ బుధవారం పెద్దవూర మండలంలో ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో కుర్ర రమేష్, రమావత్ శ్రీధర్, మధు, గణేష్, భిక్షం, లావణ్య, శైలజ, స్వప్న పాల్గొన్నారు.

విగ్రహాల ఆవిష్కరణ వాల్‌పోస్టర్ విడుదల


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

నాగార్జునసాగర్: గుర్రంపోడు మండలం చేపూరు గ్రామంలో వచ్చేనెల 4న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరించనున్నారు. ఈమేరకు రూపొందించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం మాజీమంత్రి జానారెడ్డి నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, విగ్రహాల కమిటీ చైర్మన్ మారపాక నరేందర్ మాదిగ, మాజీ ఎంపీపీ భగవాన్‌నాయక్ పాల్గొన్నారు.

పాఠశాలలో వన మహోత్సవం

మిర్యాలగూడ: మండలంలోని తుంగపాడు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం వనమహోత్సవం నిర్వహించారు. గ్రామ కార్యదర్శి మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మంగళ, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగయ్యయాదవ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పెద్దవూర: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి అన్నారు. బుధవారం పెద్దవూర మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, నూతనంగా చేరిన విద్యార్థుల నమోదు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా వంట గది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంఈఓ తరి రాములు, ఎస్ఓ జోత్స్న, ఉపాధ్యాయులు ఉన్నారు.


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ

నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని వినతి


మంత్రి ఉత్తమ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘాల నాయకులు

నిడమనూరు : నామినేటెడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ మాజీ అధ్యక్షుడు కేశవరావుకు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సైదయ్యనాయుడు వినతిపత్రం అందజేశారు. మంత్రి ఉత్తమ్‌ను, కేకేను హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసారు. ఆయన వెంట నిడమనూరు మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, హాలియా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాకునూరి పెద్ద నారాయణ గౌడ్, నల్లగొండ బీసీ సంఘాల నాయకులు ఉన్నారు.

చిల్డ్రన్స్ హోమ్ సందర్శన

వేములపల్లి: చిల్డ్రన్స్ హోమ్‌లో ఉన్న చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీడీపీఓ చంద్రకళ అన్నారు. బుధవారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులోగల మిరియం చిల్డ్రన్స్ హోమ్‌ను ఆమె సందర్శించారు. పిల్లలకు అందుతున్న ఆహారం, విద్య, ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట డీసీపీయూ లీగల్ ఆఫీసర్స్ వెంకన్న, రమణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పరిమి రజిని, చిల్డ్రన్స్ హోం మేనేజర్ సరోజిని ఉన్నారు.


వివరాలు అడిగి తెలుసుకుంటున్న సీడీపీఓ

పూజలు అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

హాలియా : పట్టణంలోని ఎడమ కాల్వ కట్ట పక్కనే ఉన్న శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలను అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాలు, కమిటీ సభ్యులు బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. హాలియా పట్టణంలోని ఎడమ కాల్వ కట్ట మీద దాతల సహకారంతో శివాలయం గుడిని నిర్మించారని, అయితే పిట్టల భవాని, పిట్టల శంకర్‌లు గుడి నిర్మాణం తమ హయాంలో జరిగిందని, తమకు వారసత్వంగా వచ్చిన దేవాలయంలో పూజలు, కైంకర్యాలను చేయొద్దని, పూజలను అడ్డుకోవడంతో పాటు దాతలను, భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆలయంలో సజావుగా పూజలు జరిగేలా చూడాలని కోరారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కమిటీ చైర్మన్


ప్రశాంత్ దేవను సన్మానిస్తున్న నాయకులు

ప్రశాంత్‌దేవకు సన్మానం

కొండమల్లేపల్లి : అమెరికాలోని నార్త్ డకోటా స్టేట్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ రీసెర్చ్ అసిస్టెంట్‌గా ఎంపికైన చందంపేట మండలంలోని పెద్దమూల గ్రామానికి చెందిన యేనిక ప్రశాంత్‌దేవను బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వివిధ సంఘాల నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో రాజారావు, సురేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.